క్లుప్తంగా

యువతి అదృశ్యం.. కేసు నమోదు



రాజోళి: మండల కేంద్రంలో యువతి అదృశ్యమైన ఘటన చోటు చేసుకుంది. ఎస్ఐ జగదీశ్ తెలిపిన వివరాలు. రాజోళికి చెందిన అచ్చుగట్ల మహబూబ్‌బాషకు ముగ్గురు కూమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మంగళవారం మధ్యాహ్నం రెండో కూమార్తె రబీయా(22) కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు విచారించగా మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదని తెలిపారు. రాజోళికి చెందిన ప్రదీప్ అనే యువకుడిపై తమకు అనుమానం ఉందని యువతి కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువతి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ఎర్రవల్లి: ప్రతి మంగళవారం రైతు వేదికలో నిర్వహించే వీడియో కాన్ఫరెన్స్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్ అన్నారు. మంగళవారం పుటాన్‌దొడ్డి రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌ను వ్యవసాయ అధికారులు, రైతులతో కలిసి ఆయన వీక్షించారు. ఈ సందర్భంగా వేసవిలో పశుగ్రాసం యాజమాన్యం, పండ్ల తోటల విలువ ఆధారిత ఉత్పత్తుల అభివృద్ధి, నానో ఎరువుల ప్రయోజనాలు దిగుబడి పెంపు, నేల ఆరోగ్యంపై పలువురు శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఓ రవికుమార్, ఆయా గ్రామాల ఏఈఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

రాజోళి: మండల కేంద్రంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు శివరామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం చిరంజీవి తనయుడు, సినీ హీరో రాంచరణ్ జన్మదినం సందర్భంగా శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సుశీల నేత్రాలయ, డాక్టర్ సుధాకర్‌రావుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నటు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

అలంపూర్ రూరల్: మండల పరిధిలోని లింగన్వాయి గ్రామంలో ప్రజల దాహార్తీ తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపీడీఓ పద్మావతి మంగళవారం ప్రారంభించారు. ప్రజలు చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

27న సర్వసభ్య సమావేశం

మానవపాడు: మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఈనెల 27న ఉదయం 11.20లకు సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు పీఏసీఎస్ సీఈఓ ప్రభాకర్‌నాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీఏసీఎస్ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహిస్తామని డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నాలన్నారు.

వడదెబ్బ నివారణకు జాగ్రత్తలు పాటించాలి



అయిజ: ఉపాధి కూలీలు వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ఎంపీడీఓ వెంకటయ్య సూచించారు. మంగళవారం మండలంలోని ఎక్లాస్‌పురం శివారులో నిర్వహిస్తున్న ఈజీఎస్ పనులను ఎంపీడీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొలతల ప్రకారం ప్రతి రోజు రూ. 300 కూలీ వచ్చే విధంగా పని చేయాలన్నారు. కూలీలకు పని ప్రదేశం వద్ద సౌకర్యాలు కల్పించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ పనుల పరిశీలన



మానవపాడు: మండలంలోని చెన్నిపాడు, మానవపాడు గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఎంపీడీఓ భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఉపాధి కూలీల సంఖ్య పెంచాలన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా గుంతల ఉన్న రోడ్లపై మట్టిని పూడ్చాలని సూచించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యథేచ్ఛగా ‘అలవి’ వేట

- నిషేధిత వలలతో చేపల వేట
- నది ఒడ్డున ఉన్న గ్రామాలే లక్ష్యం
- రూ. లక్షలు చేతులు మారుతున్న వైనం



ప్రాగటూరు శివారులో నది ఒడ్డున అలవి వలల వేటలో జాలర్లు (ఫైల్)

ఉండవెల్లి: కృష్ణానది తీరంలో ఆహ్లాదకరం ప్రాంతాలల్లో అక్రమంగా అలవి వలలతో వేటలు కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో నది ఒడ్డుకు బోట్లను తీసుకొచ్చి వేరే రాష్ట్రాల వ్యక్తులు చేరి రూ. లక్షల మేర విక్రయాలు నిర్వహిస్తున్నారు. నిషేధిత అలవి వలలను నదిలో ఉన్న గుంతల్లో నిల్వ ఉన్న చోట వేసి వేటాడుతూ ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని మరి ఆటాడుతున్నారు. నది తీరంలో అధిక లోతులో ఉన్న చోటులో అలవి వలలతోనే చేపల వేట కొనసాగుతుంది.

నియోజకవర్గంలోనే అధికంగా ..

అలంపూర్ నియోజకవర్గంలోనే అధిక శాతం పల్లెలు ఉండడంతో వనపర్తి జిల్లా నుంచి బోట్లలో వ్యక్తులు వచ్చి అలవి వలలతో చేపల వేట సాగిస్తున్నారు. ఉండవెల్లి మండలంలో మారమునగాల , ప్రాగటూరు, శేరుపలే శివారు, అలంపూర్ మండలంలో క్యాతూరు, భీమవరం, గొందిమల్ల, గ్రామాల్లో నాయకుల కనుసైగల్లో చేపలు సరిహద్దులు దాటుతున్నాయి.

వేలల్లో ఖర్చు.. లక్షల్లో ఆదాయం

కృష్ణానది తీర ప్రాంతాల్లో నిషేధిత అలవి వలలను ఉపయోగించి పలువురు మత్స్యసంపదను కొల్లగొడుతున్నారు. అనుమతి లేకుండా అలవి వలలను నది తీరంలోకి వేసి చేపల వేటను కూనీ చేస్తున్నారు. కోట్ల రూపాయాలు వెచ్చించి మత్స్యకారుల జీవనోపాధి కోసం చేపలను వదిలిన ప్రయోజనం లేకుండా పోతుందని మత్స్యకారులు వాపోతున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 20 వేల మంది మత్స్యకారుల కడుపుకొడుతున్నారని వారు వాపోతున్నారు.



బోటులోకి తరలిస్తున్న చేపలు(ఫైల్)

ఆంధ్ర జాలర్లతో వేట...

అలంపూర్ నియోజకవర్గంలోని కృష్ణానది తీరం ఒడ్డున ఉన్న గ్రామాల్లో అనేక మంది అలవి వలలతో చేపల వేటాతున్నారు. ఇంకొందరు ఆంధ్రపదేశ్‌కు చెందిన జాలర్లతో వేటసాగిస్తున్నారు. స్థానిక మత్స్యకారుల సంఘ నాయకులు ప్రశ్నిస్తే రాజకీయ నాయకుల జోక్యంతో అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

- గోపాల్,
మత్స్యశాఖ జిల్లా అధ్యక్షుడు

పట్టించుకోని అధికారులు

మా గ్రామ సమీపంలోని నదిలో అక్రమంగా కొందరు చేపల వేట కొనసాగిస్తున్నారు. వారిని ప్రశ్నించగా ఎలాంటి సమాధానం లేకపోవడంతో అధికారులకు ఫిర్యాదు చేశాం. అయినా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఒయటి వ్యక్తులు చేపల వేట సాగిస్తుంటడం వలన మా జీవనోపాధికి భంగం కలుగుతంది.

- ఆంజనేయులు,
ప్రాగటూరు, మత్స్యకారుడు

ఆశా కార్యకర్తల డిమాండ్లు పరిష్కరించాలి



అలంపూర్‌లో నిరసనలో పాల్గొన్న ఆశాలు



జిల్లా కేంద్రంలో ఆందోళన చేస్తున్న ఆశా కార్యకర్తలు

గద్వాల/ఇటిక్యాల/అలంపూర్/మానవపాడు/గట్టు/రాజోళి: ఆశా కార్యకర్తల న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని, అక్రమ అరెస్టులు ఆపాలని మండలంలోని ఆశా కార్యకర్తలు డిమాండ్ చేశారు. మంగళవారం మానవపాడు మండల కేంద్రంలోని అంబేద్కర్, గాంధీ చౌక్ విగ్రహల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అక్రమ అరెస్టులు వెంటనే నిలిపివేయాలని లేదంటే నిరసనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఆశా కార్యకర్తలకు రూ. 18వేలు ఫిక్స్‌డ్ వేతనం అందించేలా అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్, ప్రమాద బీమా, పదోన్నతి పొందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పద్మా, కుమారి, శారద, అములమ్మ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

❒ రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ఏమైందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నర్సింహ ప్రశ్నించారు. ఆశా కార్యకర్తల అక్రమ అరెస్టులకు వ్యతిరేకంగా రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం గద్వాల జిల్లా కేంద్రంలోని వైఎస్సార్ చౌరస్తాలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షురాలు పద్మ, కార్యదర్శి సునీత, ఉపాధ్యక్షురాలు నాగప్రమీల, ఆశాలు కవిత, పద్మ, శ్రీదేవి,రేణుక, నర్సింగమ్మ, శ్వేత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

❒ రాష్ట్ర ప్రభుత్వం ఆశా కార్యకర్తల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జీ. రాజు అన్నారు. అలంపూర్ పట్టణంలోని గాంధీ చౌక్‌లో మహాత్ముని విగ్రహం వద్ద ఆశా కార్యకర్తలు నిరసన తెలిపారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దతు తెలిపారు. ఆశా కార్యకర్తల రాష్ట్ర నాయకత్వాన్ని ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కారం అయ్యేలా ప్రయత్నం చేయాలని కోరారు.

కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు భారతి, చిట్టెమ్మ, ప్రమీల, పద్మ, విజయమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు జయన్న, నరసింహ్మా తదితరులు పాల్గొన్నారు. న్నారు.

❒ ఇటిక్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆశా కార్యకర్తలు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ధర్నా కార్యక్రమం చేపట్టారు. బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వం రూ.18వేల వేతనం, రూ.50 లక్షల ఇన్సూరెన్స్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆశాలు సరస్వతమ్మ, యశోద, సువార్త, శారదమ్మ, జ్యోతి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

❒ ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నర్సింహ డిమాండ్ చేశారు. మంగళవారం గట్టు బస్టాండ్ ఆవరణలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఆశా కార్యకర్తల ముందస్తు అరెస్టులు అన్యాయమన్నారు. ఆశా కార్యకర్తలు న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తల మండల అధ్యక్షురాలు సరస్వతి, సంఘ నాయకులు సంగీత, సుజాత, సరోజ, పద్మ, జయమ్మ, నర్మద, రంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

❒ అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని కేవీపీఎస్ మండల కార్యదర్శి విజయ్ కుమార్ అన్నారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశా కార్యకర్తల చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో రాజోళి పోలీసులు ఆశా కార్యకర్తలను, సీఐటీయూ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన నేపథ్యంలో వారు మాట్లాడారు. తమ సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. కార్యక్రమంలో కృష్ణ, లక్ష్మన్న, సుజాత, అనితమ్మ, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వీఓఏల ముందస్తు అరెస్ట్



రాజోళి పోలీస్ స్టేషన్‌లో వీఓఏలు

రాజోళి: తమ డిమాండ్ల సాధన కోసం సీఐటీయూ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సెర్ప్ కార్యాలయం ముట్టడికి వెళ్తున్న నేపథ్యంలో మంగళవారం స్థానిక వీఓఏలను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వీఓఏలు మాట్లాడుతూ.. సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, మహిళల చైతన్యంలో కీలక పాత్ర పోషిస్తున్నా తమపై చిన్న చూపు తగదన్నారు. వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీఓఏ సంఘ మండల అధ్యక్షుడు రాజేష్, శేఖర్, కృష్ణయ్య, తిమ్మరాజు, రమేష్, సుదీర్, రజియా బేగం తదిదరులు పాల్గొన్నారు.

❒ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ధర్నాకు వీఓఏలు వెళ్తున్నారన్నా సమాచారంతో ఏడుగురు వీఓఏలను శాంతినగర్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. వడ్డేపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాలకు వెళ్లిన పోలీసులు వారి ఇంటి వద్ద ఉండగా ఏడుగురిని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు.

❒ తమ డిమాండ్ల సాధన కోసం హైదరాబాద్‌లోని సెర్ప్ కార్యాలయం ముట్టడికి వెళ్తున్న ఐకేపీ వీఓఏలను ఇటిక్యాల పోలీసులు బైండోవర్ చేసి ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా అరెస్ట్ అయిన జిల్లా వీఓఏల సంఘ అధ్యక్షుడు శివ శంకర్ మాట్లాడుతూ.. వీఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం వీఓఏలకు రూ.20 వేల వేతనంతో పాటుగా రూ.20 లక్షల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలన్నారు. కార్యక్రమంలో హనుమంతు, వేణు గోపాలచారి, ఏసన్న, శారదమ్మ, రాధమ్మ, ఉమాదేవి, గోవిందమ్మ, జయలక్ష్మి, మీనాకుమారి, మనెమ్మ తదితరులు పాల్గొన్నారు.

అలరించిన పౌరాణిక నాటకం



శాంతినగర్: వడ్డేపల్లి మండల పరిధిలోని తనగలలో ఉసేన్ సాహెబ్ తాత ఉర్సులో భాగంగా ప్రదర్శించిన పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వాముల పౌరాణిక నాటకం చూపరులను ఆకట్టుకుంది. ఉత్సవాల్లో భాగంగా స్థానిక గ్రామస్తులు ఐదు గంటలపాటు నాటకాన్ని ప్రదర్శించారు. నాటకంలో ఆయా పాత్రలకు జీవం పోసిన గద్దం తిమ్మప్ప, బీవీ రాజు, లక్ష్మన్న, నాగేంద్ర, బెక్కం తిమ్మప్ప, కుర్వ కృష్ణయ్య, చందు, శ్రీనివాసాచారి తదితరులను శాలువా, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

కన్వీనర్‌ను తక్షణమే నియమించాలి

అయిజ: ఇంటర్మీడియట్ పరీక్షలు పూర్తయి వారం రోజులు గడుస్తున్నా ఇంతవరకు దోస్త్ ఆన్‌లైన్ అప్లికేషన్‌కు సంబంధించిన కన్వీనర్‌ను ప్రభుత్వం నియమించకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు గోపాల కృష్ణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే కన్వీనర్‌ను నియమించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు భీమసేనరావు, లక్ష్మణ్ గౌడ్, నరసింహులు, తేజ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

మార్మోగిన గోవింద నామస్మరణ



దాసంగాలు పెడుతున్న భక్తులు

మల్దకల్: మండలంలోని అమరవాయి గ్రామంలో చింతలాముని, నల్లారెడ్డిస్వామి దేవాలయాలు గోవింద నామస్మరణతో మార్మోగాయి. మంగళవారం స్వామివార్లకు అర్చకులు అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారికి దాసంగాలు పెట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు గోపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విక్రంసింహారెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మన్న, నల్లన్న, పూజారులు పెద్దనల్లన్న, చిన్ననల్లన్న, ప్రభాకర్, రంగస్వామి, రాము తదితరులు పాల్గొన్నారు.

విద్యాదీవెన పథకంలో సభ్యత్వం తీసుకోవాలి

శాంతినగర్: నాయీబ్రాహ్మణుల విద్యార్థులు ఉన్నత విద్యకోసం విద్యాదీవెన పథకంలో సభ్యత్వం తీసుకోవాలని ఆ సంఘం నాయకులు సూచించారు. వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్‌లో అలంపూర్ తాలూక స్థాయి నాయీబ్రాహ్మణ సంఘం సమావేశం తాలూక అధ్యక్షుడు గోవిందు, తాలూక ప్రధాన కార్యదర్శి బ్యాండు ఆంజనేయులు అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాయీబ్రాహ్మణులకు ప్రభుత్వం ద్వారా పథకాలు వర్తింపజేసేందుకు పోరాడాలన్నారు. అన్ని రంగాల్లో కులస్తులు ఏ విధంగా అభివృద్ధిలోకి రావాలి, సమస్యలు ఎలా పరిష్కరించుకోవాలి, పిల్లల్ని ఉన్నత చదువులు చదివించాలన్నా అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో ఆయా మండలాలకు చెందిన నాయీబ్రాహ్మణులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెట్టేందుకు కొత్త నినాదాలు

ఇటిక్యాల: ప్రజలను మరోసారి మభ్యపెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త నినాదాలు తెరపైకి తీసుకొస్తుందని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ కార్యకర్తలతో కలసి ఆయన మాట్లాడారు. అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించిన కాంగ్రెస్ పార్టీ నేడు జైభీమ్ నినాదంతో దళితులను మోసం చేయడానికి ప్రయత్నాలు చేస్తుందన్నారు. రెండు ఓట్ల విధానాన్ని వ్యతిరేకించింది కాంగ్రెస్ పార్టీయేనని విమర్శించారు. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. కార్యక్రమంలో నాయకులు కోళ్ల మోహన్‌రాజ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు అందుబాటులోకి తేవాలి



ఆస్పత్రి ఎదుట నిరసనలో బీజేపీ నాయకులు

అలంపూర్: రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రజలకు వంద పడకల ఆస్పత్రిలో వైద్య సేవలు అందించాలని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. అలంపూర్ చౌరస్తాలోని వంద పడకల ఆస్పత్రి వద్ద బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గ ప్రజలకు వైద్య సేవలు అందించడానికి రూ. 30 కోట్ల వ్యయంతో వంద పడకల ఆస్పత్రి నిర్మించినట్లు తెలిపారు. 2023 అక్టోబర్ 5వ తేదీన ఆస్పత్రిని ప్రారంభించగా, 16 నెలలు కావస్తున్న ఇప్పటికి వంద పడకల ఆస్పత్రిలో ప్రజలకు వైద్య సేవలు అందించడం లేదన్నారు. ఆస్పత్రిలో 120 మంది వైద్య సేవలు అందించే వైద్యులు, సిబ్బంది ఉండాలన్నారు. కానీ ప్రస్తుతం ఇక్కడ ఒక వాచ్ మెన్ మాత్రమే ఉన్నారన్నారు. పేరుకు వంద పడకల ఆస్పత్రి ఉంది కానీ వైద్య సేవలు అందడం లేదన్నారు. ఏకైక ఏరియా ఆస్పత్రిలో రోగులకు వైద్య సేవలకు నోచుకోవడం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైన చొరవ చూపి వైద్య సేవలు అందించడానికి చర్యలు చేపట్టాలన్నారు. ఏప్రిల్ 15 వరకు ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు చొరవ చూపి ఆస్పత్రిని పునః ప్రారంభించాలన్నారు. లేని పక్షంలో ప్రజలతో కలిసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాజగోపాల్, రాజశేఖర్ శర్మ, నాగేశ్వర్ రెడ్డి, వెంకటేష్, నాగరాజు, రామకృష్ణ, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన కట్టడాలు పరిరక్షించాలి



గద్వాలలో ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

గద్వాల/గద్వాలటౌన్ : జిల్లా కేంద్రంలోని ప్రాచీన కట్టడాలు, పురాతన నిర్మాణాల పరిరక్షించాలని అఖిలపక్ష నాయకులు ఉద్యమించారు. మంగళవారం అఖిలపక్షం, ప్రజా సంఘాల నాయకులు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రాచీన కట్టడాలను కనుమరుగు చేస్తున్న ద్రోహులపై కఠిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. కొత్తబావి ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షుడు మోహన్‌రావు, టీపీఎఫ్ రాష్ట్ర నాయకుడు ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, న్యాయవాది మధుసూదన్‌బాబు, సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు తదితరులు మాట్లాడారు. మున్సిపల్ మాజీ చైర్మన్ వేణుగోపాల్ ఐదు వందల సంవత్సరాల చరిత్ర కలిగిన సంస్థానాధీశుల కాలం నాటి కొత్తబావిని పూడ్చి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించడానికి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. పురాతన బావిని పరిరక్షించాలని అనేక సార్లు జిల్లా కలెక్టర్‌కి విన్నవించిన ఫలితం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అండతో పురాతన బావిని మట్టితో పూడ్చుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 అడుగుల లోతు, వంద అడుగు వెడుల్పుతో కూడిన రాతికట్టడం కలిగిన బావిని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాజకీయ అండతో మున్సిపల్ మాజీ చైర్మన్ వేణుగోపాల్ అనేక కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పురాతన బావి పూడ్చటంపై ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి మౌనం వీడీ స్పందించాలని డిమాండ్ చేశారు. తక్షణమే పురాతన బావిలోకి తరలించిన మట్టిని తొలగించి, బాధ్యుడైన వేణుగోపాల్‌పై కఠినచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు నర్సింహా, మోహన్, శ్యామ్, షఫీఉల్లా, కుర్వ పల్లయ్య, వినోద్, వాల్మీకి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి..

సంస్థానాదీశుల కాలం నాటి కొత్తబావిని పరిరక్షించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ సంతోష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. అంతకు ముందు ఆక్రమణకు గురవుతున్న కొత్తబావిని పరిశీలించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు తపాల రామాంజనేయులు, రవికుమార్, జయశ్రీ, శివారెడ్డి, చిత్తారికిరణ్, అనిల్, నర్సింహా, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

బాలలకు రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులు



అలంపూర్‌లో సమావేశంలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు

అలంపూర్/మల్దకల్/రాజోళి/కేటీదొడ్డి: రాజ్యాంగంలో బాలలకు ప్రత్యేక హక్కులు కల్పించినట్లు ఎంపీడీఓ పద్మావతి అన్నారు. పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ... బాలల హక్కులు, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలలకు జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వామ్య హక్కులు ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరిపై బాల హక్కులను కాపాడాల్సి బాధ్యత ఉందన్నారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమన్నారు. బాల్య వివాహాలు చేస్తే రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా విధిస్తారన్నారు. 18 సంవత్సరాల లోపు పిల్లలు బడిలో ఉండాలన్నారు. ప్రతి గ్రామంలో నెలలో రెండో మంగళవారం గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీల సమావేశం నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి జోగు రవి, ఎంఈఓ అశోక్ కుమార్, ఐసీడీ సూపర్‌వైజర్ బాలమ్మ, మహిళా సమైక్య అధికారి ప్రవీణ, బాలీశ్వరయ్య, నాగేషన్న, సుందర్ రాజు, యుగంధర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

❒ గ్రామస్థాయి నుంచి బాలల జాబితాను వయసు వారీగా తీసుకుని తయారు చేయాలని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం రాజోళి మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బాలల సంరక్షణ కమిటీ మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ తదిదరులు మాట్లాడుతూ.. బాలల సంరక్షణ కమిటీ సభ్యులు బాలలను వయసు వారీగా జాబితా తీసుకుంటే బడికి వెళ్తున్న వారు, పనికి వెళ్తున్న వారి గురించి స్పష్టత వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఖాజా మొయినుద్దీన్, చైల్డ్ ప్రొటెక్షన్ ఓఆర్‌డబ్ల్యూ లక్ష్మీదేవి, హెడ్ కానిస్టేబుల్ ప్రేమ్‌రాజు, నర్సింహా, బాలల సంరక్షణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మల్దకల్‌లో మాట్లాడుతున్న తహసీల్దార్ షాహిదాబేగం

❒ బాల కార్మిక వ్యవస్థ వల్ల బాలల భవిష్యత్ నాశనమవుతుందని ఎంపీడీఓ కృష్ణమోహన్ అన్నారు. కేటీదొడ్డి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయలంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలల పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శివశంకర్, సీడీపీఓ వెంకటేశ్వరి, సోషల్ వర్కర్ పద్మ, శివలీల పాల్గొన్నారు.

❒ బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని తహసీల్దార్ షాహిదాబేగం, ఎంపీడీఓ ఆంజనేయరెడ్డి అన్నారు. మల్దకల్ మండల పరిషత్ సమావేశపు హాలులో బాలల పరిరక్షణ కమిటీతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలలందరూ స్వేచ్ఛాయుత వాతావరణంలో పెరగాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంఈఓ సురేష్, ఎంపీఓ రాజశేఖర్, ఏపీఓ సుజాత, ప్రకాష్, మహిళా సంఘాల సభ్యులు సుజాత, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.